TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 69 | శనివారం 26-10-2024 | పేజీలు : 5 | వెల :4/-

## మీరేమో సబర్మతిని ఫ్రంట్ నిర్మించుకుంటారు

**హైదరాబాద్ : అంతర్జాతీయ స్థాయిలో గాంధీ ఐడియాలజీ కేంద్రంగా హైదరాబాద్ లోని బాపూ ఘాట్ ను అభివృద్ధి చేస్తామన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూసేలా బాపూ ఘాట్ ను తీర్చిదిద్దుతామని చెప్పారు. ప్రైవేటు మీడియా నెట్ వర్క్ నేడు నిర్వహించిన సదరన్ రైజింగ్ సమిత్ లో సిఎం మాట్లాడుతూ, . ఈసా, మూసా నదులు కలిసే చోట బాపూ ఘాట్ ఉందన్నారు. పటేల్ విగ్రహంలా బాపూ ఘాట్ లో గాంధీజీ విగ్రాహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.**

మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోందని మండిపడ్డారు రేవంత్ . గాంధీ వారసులుగా తాము బాపూ ఘాట్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసి తీరుతామని స్పష్టం చేశారు. దీన్ని బీఆర్ఎస్, బీజేపీ ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయి? అని సీఎం ప్రశ్నించారు. గుజరాత్ లో సబర్మతి రివర్ ఫ్రంట్ నిర్మించుకోవచ్చు కానీ తాము మూసీ పునరుజ్జీవం చేస్తామంటే మీ బీజేపీ నేతలు అడ్డుకుంటున్నారెందుకు అని నిలదీశారు. ఎందుకంటే తాము గుజరాత్ కు పోటీ ఇవ్వబోతున్నామని , దీంతో తెలంగాణను, హైదరాబాద్ ను ఫినిష్ చేయాలని బీజేపీ నేతలు తమ ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు.ఫ్యూచర్ సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రాడార్, ఇరిగేషన్ ప్రాజెక్టులతో తెలంగాణ పురోగతి సాధించి గుజరాత్ కు పోటీ ఇస్తుందనే విషయం తెలిసే మా ప్రయత్నాలను ఆపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ప్రయత్నం చేస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ వ్యతిరేకించిన మరుసటి రోజే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడతారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ నిర్మిస్తే సమస్య ఏంటని నిలదీశారు.దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. సౌత్ స్టేట్స్ కు ప్రధాని మోడీ అందించిన సహకారం చాలా తక్కువ అని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దగా నిధులు ఇవ్వకపోయినా ఇక్కడి ఓట్లు కావాలని ఎలా అడుగుతారని ప్రశ్నించారు.నార్త్ స్టేట్స్ తో పోలిస్తే సౌత్ స్టేట్స్ ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నా వాటిలో తిరిగి పొందేది మాత్రం చాలా తక్కువ వాటా ఉందన్నారు. కేంద్రానికి మేం ఒక్క రూపాయి పంపిస్తే తిరిగి వెనక్కి వస్తున్నవి కేవలం రూ.40 పైసలు మాత్రమేనన్నారు. అదే యూపీ నుంచి పన్నుల ద్వారా కేంద్రానికి రూపాయి వెళ్తే రూ.7, బిహార్ కు రూ.6 వెనక్కి వస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను దక్షిణాది రాష్ట్రాలు ఆహ్వానిస్తున్నా నిధుల విషయంలో మాత్రం వివక్ష జరుగుతూనే ఉందని విమర్శించారు. ప్రధాని మోడీ ఉత్తర భారత దేశానికి చెందిన వ్యక్తి కావడమే ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడానికి కారణం అని పేర్కొన్నారు.తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బిఆర్ఎస్ నేతలు తనను పడగొట్టాలని అనుకున్నారని , దాంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే తనకు మద్దతుగా నిలిచారన్నారు. పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపించిన గత సీఎం కేసీఆర్ పది సార్లు కూడా సెక్రటేరియట్ కు రాలేదని గుర్తు చేశారు.. ప్రతిపక్ష హోదా ఇస్తే పది నిమిషాలు గవర్నర్ స్పీచ్ లో కూర్చుని వెళ్లిపోయారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంపై కెసిఆర్ కు నమ్మకం ఉంటే ఎందుకు బయటకు రావడం లేదని ప్రశ్నించారు.కెసిఆర్ తాను ఒక జమీందార్ అని భావిస్తున్నారని, అందుకే బయటరు రావడం లేదని విమర్శించారు. ప్రజలు ఎన్నుకుంటే




తాము అధికారంలోకి వచ్చామని అంటూ మీకు నచ్చకుంటే ఇంట్లో కూర్చోండి. మా ప్రభుత్వాన్ని పని చేయనివ్వండి అన్నారు. తమ ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకోవాలని చూస్తే ప్రజలు అంతా గమనిస్తున్నారన్నారు. పార్లమెట్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలకో కేసీఆర్ ప్రజల ఆలోచనను అర్ధం చేసుకోవాలన్నారు. ప్రజల ఆలోచనను పట్టించుకోకుంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదన్నారు.ఈ దేశంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ నేతలని గుర్తు చేశారు రేవంత్.. నెహు నుంచి మొదలుకుంటే ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నర్సింహారావు, మన్మోహన్ సింగ్ వంటి అనేక మంది కాంగ్రెస్ ప్రధానులు ఈ దేశంలో అనేక సంస్కరణలు, విప్లవాలు తీసుకువచ్చారు. మరి మూడో సారి ప్రధాని అయిన నరేంద్రమోడీ ఈ దేశ ప్రజల కోసం విప్లవాత్మకు మార్పులు తీసుకువచ్చారని ప్రశ్నించారు. పార్టీలను చీల్చడం, భావోద్వేగాలతో రాజకీయాలు చేయడం తప్ప మీరు చేసిందేంటని బిజెపిని నిలదీశారు రేవంత్. ఈ దేశంలో ఉత్తర, దక్షిణ భారత దేశం అనే విభజన తేవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా నార్త్ వ్యక్తి ప్రధానిగా ఉండే సౌత్ వ్యక్తి రాష్ట్రపతిగా ఉండటం ఆనవాయితీగా ఉండేదన్నారు. కానీ ఆ నియమాన్ని మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. విభజన రాజకీయాలతో దేశ ప్రజల మధ్య అనైక్యత తీసుకువస్తున్నది మోడీయే నంటూ ధ్వజమెత్తారు.దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం

- మేమేమో మూసి రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తే అడ్డుకుంటారు
- పటేల్ ఘాట్ లాగా ఇక్కడ బాపూ ఘాట్ ను అభివృద్ధి చేస్తాం
- ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేస్తుంటే బిజెపి వణకి పోతుంది
- గుజరాత్ కు తెలంగాణ పోటీ అని భయపడుతుంది కేంద్రం అందుకు తెలంగాణకు అన్ని విధాల సహాయ నిరాకరణ
- నిధులేమో ఉత్తరాది వాళ్లకు.. రిక్త హస్తాలేమో దక్షిణాదికి
- పన్నుల వాటలో కూడా తెలంగాణకు అన్యాయమే

## చైనా .. గో బ్యాక్! బోర్డర్‌లో నో ఫియర్

- లద్దాఖ్ నుంచి తిరిగి రావాలని సైన్యానికి పిలుపు
- భారత్, చైనా సరిహద్దుల్లో పరస్పర సహకారం
- మరో నాలుగు రోజుల్లో పెట్రోలింగ్ స్టార్ట్
- గల్వాన్ లోయలో ఘర్షణలతో ఇరు దేశాల బలగాల మోహరింపు
- ఎల్ఏసీ వెంబడి నాలుగేండ్లుగా ఉద్రిక్తలు
- చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ చర్చలు
- ఇరు దేశాల మధ్య కీలకంగా మారిన శాంతి ఒప్పందాలు

**భారత్, చైనా మధ్య వాస్తవాధీన రేఖ వెంబడి నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలికేలా ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందం జరగింది. సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ ప్రక్రియ మొదలైంది. తూర్పు లద్దాఖ్ సెక్టార్‌లోని రెండు కీలక ప్రాంతాలు అయిన డెమ్చోక్, డెస్పాంగ్ నుంచి రెండు దేశాల బలగాలు వెనక్కి మరలుతున్నాయి. ఈ మేరకు భారత రక్షణశాఖ అధికారులు శుక్రవారం ఉదయం వెల్లడించారు. ఒప్పందం ప్రకారం సరిహద్దు ప్రాంతంలోని సైనిక సామగ్రి, ఇతర పరికరాలను భారత బలగాలు వెనక్కి తీసుకొస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇక్కడి టెంట్లు, తాత్కాలిక నిర్మాణాలను కూడా ఇరు దేశాల బలగాలు తొలగిస్తున్నట్లు వెల్లడించారు.**



చార్డింగ్ లా పాస్‌కు సమీపంలోని నదీకి పశ్చిమ దిశగా భారత బలగాలు, తూర్పు దిశగా చైనా బలగాలు వెనక్కి వెళ్తున్నట్లు తెలిపారు. సరిహద్దులకు ఇరు వైపులా దాదాపు 10-12 తాత్కాలిక నిర్మాణాలు, 12 టెంట్లు ఉన్నట్లు తెలుస్తోంది. బలగాల ఉపసంహరణ ప్రక్రియంతా పూర్తయిన తర్వాత మరో 4-5 రోజుల్లో డెస్పాంగ్, డెమ్చోక్ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను పునరుద్ధరించనున్నట్లు సమాచారం. 2020 జూన్ 15న తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్-చైనా సైనికుల మధ్య జరిగిన తీవ్ర ఘర్షణ ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది.

ఘర్షణలో తెలంగాణకు చెందిన కర్నల్ సంతోష్ బాబు సహా 20 మంది భారత సైనికులు వీరమరణం పొందారు. చైనా కూడా భారీగా సైనికు లను కోల్పోయింది. కానీ, ఆ సంఖ్యను వెల్లడించ లేదు. చాలా నెలల తర్వాత అయిదుగురు చనిపోయినట్లు అధికా రికంగా అంగీకరించింది. ఘర్షణల నేపథ్యంలో ఇరు దేశాలు ఎల్ఏసీ (లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్) వెంబడి పెద్ద ఎత్తున బలగాలను మోహరించాయి.అప్పటి నుంచి రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ తర్వాత ప్రతిష్టంభనను తొలగించేందుకు ఇరు దేశాల మధ్య పలుమార్లు దౌత్య, కమాండర్ స్థాయి చర్చలు జరిగాయి. వాటి ఫలితంగా ఇప్పటికే కొన్ని ప్రాంతాల నుంచి బలగాలను ఉపసంహరించగా ఘర్షణల కేంద్రమైన డెమ్చోక్, డెస్పాంగ్ వద్ద మాత్రం బలగాలు కొనసాగుతూ వచ్చాయి. ఇటీవల వాస్తవాధీన రేఖ వెంబడి గస్తీ పునఃప్రారంభంపై ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది.

దీని ప్రకారం 2020 గల్వాన్ ఘర్షణలకు ముందు నాటి యథా స్థితి ఎల్ఏసీ వెంబడి కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు గస్తీ నిర్వహించిన పెట్రో లింగ్ పాయింట్లకు స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఇటీవల జరిగిన బ్రిక్స్ సదస్సులో ఈ ఒప్పందాన్ని ఇరు దేశాల నేతలు మోదీ, జిన్‌పింగ్ ధ్రువీకరించారు.

## విద్యార్ధుల భవిష్యత్తు ప్రభుత్వం బాధ్యత : మంత్రి దుద్దిల్ల శ్రీదర్

మహబూబ్ నగర్: రాష్ట్రంలో గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్త పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యాప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా పెట్టుకుని విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వ బాధ్యత అనే విధంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో మంత్రి శ్రీదర్ బాబు వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ప్రభుత్వ బాలికల ఐటీ కళాశాల ప్రాంగణంలో రూ 9.48 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత బాటుర, బాలికల అదునాతన సాంకేతిక కేంద్ర భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ%ఐటీఐలను అప్ గ్రేడ్ చేయాలనే ఉద్ధేశంతో రాష్ట్రంలో



65 ఐటీఐ కళాశాలలు టాటాకన్సెల్టెన్స్ భాగస్వామ్యంతో ఐటీసీ సెంటర్లుగా మారుస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో బాలికల కళాశాలను ఏటీసీగా మార్చామని, త్వరలో బాలుర కళాశాలను కూడా ఏటీసీగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఏటీసీ సెంటర్లో సాంకేతిక అడ్వాన్స్ ఆరు కోర్సుల్లో శిక్షణ ఉంటుందని, శిక్షణ పూర్తయిన తర్వాత ఉద్యోగవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థుల్లో పోటితత్వాన్ని, నైపుణ్యాన్ని పెంచే కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. అదే విధంగా టాస్క్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నామని, త్వరలో జిల్లా కేంద్రంలో టాస్క్ సెంటర్ ను ప్రారంభించుకుంటామనిఅన్నారు.రాష్ట్రంలో ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా సంక్షేమ పథకాలు

మిగతా 2లో

## సీఎం రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నాం .. బిజెపి


- మూసీ గురించి రేవంత్‌కు.. ఏం తెలుసు?బాధితులకు అండగా మేమున్నాం
- మూసీ పరివాహక ప్రాంతంలోనే నివాసం ఉంటాం
- అప్పు తెచ్చి మూసీ పునరుజ్జీవం అవసరమా?
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం
- బీజేపీకి లాఠీ దెబ్బలు, జైలు శిక్షలు కొత్తేం కాదు
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మూసీ బాధితులకు అండగా ఉంటామన్న ఈటలఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా



హైదరాబాద్ :అసలు మూసీ పరివాహక ప్రాంతం గురించి ముఖ్యమంత్రికి ఏం తెలుసని కేంద్ర బొగ్గు గనుల శాఖ కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఇందిరా పార్క్‌లోని ధర్నా చౌక్ ప్రాంతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన బీజేపీ నాయకులు, కార్యకర్తలు బాధితులతో కలిసి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల నుంచి ఇక్కడ పేదలకు ప్రభుత్వాలే ఓటరు కార్డులిచ్చాయని, రోడ్లు, కరెంట్ లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాయని, ఇప్పుడు ఉన్నట్లుండి వాళ్ల ఇళ్లు కూల్చేస్తామనడం అన్యాయమని ఆగ్రహం

మిగతా 2లో

## గిరిజన ప్రాంతాలకు అభివృద్ధి ఫలాలు అందాలి



**కొత్తగూడెం :** అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందాలని, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్న నిరుపేద గిరిజనులకు అందేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కోరారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖీలో పాల్గొన్నారు. అంతకు ముందు వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతి, సంప్రదాయాలను, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు వివరించారు.%అనంతరం రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ%ొ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్న రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమన్నారు. గిరిజన కుటుంబాల్లో రక్తహీనత నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా

మిగతా 2లో

## జిల్లాల వారీగా జాబ్ మేళాలు : మంత్రి పొన్నం



**హైదరాబాద్:** రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధిని విస్తృతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. నవంబర్ రెండవ వారంలో హుస్నాబాద్‌లో మెగా ఫారిన్ జాబ్ మేళా నిర్వహించాలని సూచించారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి వారి స్కిల్స్ ఆధారంగా ఉద్యోగాలివ్వాలని తనను కలిసిన కంపెనీ ప్రతినిధులకు చెప్పారు.వివిధ దేశాల వారీగా స్టాల్స్ ఏర్పాటు చేసేలా టాంకాం ప్రతినిధులతో శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం నిర్వహించారు. హుస్నాబాద్ నిరుద్యోగ యువత ఫారిన్ జాబ్ మేళాకు ఎన్‌రోల్మెంట్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి చెందిన దేశాల్లో భారీ వేతనాలతో ఉన్న ఉద్యోగ అవకాశాలు పొందేలా రవాణాబీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయంలో టాంకాం ప్రతినిధులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.హుస్నాబాద్ లో నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి వివిధ రంగాల్లో వారికి ఉన్న స్కిల్స్ ఆధారంగా వివిధ దేశాల్లో మంచి జీతాలతో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా మెగా ఫారిన్ జాబ్ మేళాను ఏర్పాటు- చేయాలని నిర్ణయించారు. నవంబర్ మొదటి వారంలో జరిగే జాబ్ మేళా కోసం మండలాల్లో అవగాహన కల్పించాలని మూడు జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.ప్రతి గ్రామంలో ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువత

మిగతా 2లో

# సీఎం రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నాం .. బిజెపి

వ్యక్తం చేశారు.సీఎం సవాలు స్వీకరించడానికి మేము సిద్ధంగా ఉన్నామని, మూసీ ప్రజల ఇళ్లను కాపాడడం కోసం నదీ పరివాహక ప్రాంతంలో ఉండటానికైనా తాము సిద్ధమేనని కిషన్ రెడ్డి అన్నారు. పేదల ఇళ్లు కూల్చేస్తే చంచల్‌గూడ జైలుకు వెళ్లడానికైనా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మూసీ సుందరీకరణ ముఖ్యమా? కాలనీలకు రోడ్లు ముఖ్యమా? గ్రేటర్ మున్సిపాలిటీకి, వాటర్ బోర్డుకు, వీధి లైట్ల కోసం నిధులు లేవు గానీ, లక్షా 50 వేల కోట్లు అప్పు తెచ్చి మూసీ సుందరీకరణ అవసరమా..? అని ప్రశ్నించారు. మూసీ పరివాహకంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్, మెట్రో స్టేషన్ పరిస్థితి ఏంటి..? మూసీ పక్కన ఏళ్లుగా ఉన్న దేవాలయాలను కూల్చే దమ్ముందా..? పేదలపై ప్రతాపం ఎందుకు చూపిస్తున్నారు? అని కిషన్ రెడ్డి నిలదీశారు.బీజేపీకి లాఠీ దెబ్బలు, జైలు శిక్షలు కొత్తేం కాదని, పేదల కోసం ఎంతవరకైనా పోరాడతామని, అవసరమైతే రాష్ట్రాన్ని దిగ్బంధిస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మూసీ సుందరీకరణకు లక్షన్నర కోట్లు ఎందుకని బండి సంజయ్ ప్రశ్నించారు. మోడీ సబర్మతి రివర్ ఫ్రంట్‌ని రూ.7 వేల కోట్లలో కట్టారని, వేల కిలోమీటర్ల పరిధిలో నిర్వహిస్తున్న నమామి గంగే ప్రాజెక్ట్ కు కేవలం రూ.40 వేల కోట్లేనని, కానీ మూసీకి మాత్రం దేశంలోనే అత్యధికంగా నిధులు ఖర్చుచేయడం ఏంటని నిలదీశారు. బీఆర్ఎస్ ఏక్ నిరంజన్ పార్టీ అని అంతా ఒక్కడిగా నడిచిందని, . కాంగ్రెస్ లో అందరూ ముఖ్యమంత్రులే అని, ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు మీడియా ముందు మాట్లాడుతున్నారని



అన్నారు. అందుకే కాంగ్రెస్ పెద్ద డ్రామా కంపెనీలా తయారైంది అంటూ బండి సంజయ్ విమర్శించారు.మూసీ బాధితులకు అండగా, వారి పక్షాన పోరాడటానికి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ముందడుగు వేస్తున్నామని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మూడు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా కూల్చివేతలు, మూసీ కూల్చివేతలతో పేదలకు కంటి మీద కునుకు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా పేదల కన్నీళ్లతో రాష్ట్రం కకావికలమవుతోందన్నారు. అందుకే బాధితులందరికీ బీజేపీ తరపున ప్రతి నాయకుడూ పోరాటానికి సిద్ధమయ్యామని తెలిపారు.

# గిరిజన ప్రాంతాలకు అభివృద్ధి ఫలాలు అందాలి

జిల్లాలో ఉన్న 481 గ్రామపంచాయతీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం సంతోషమన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు, గిరిజన కుటుంబాలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రజలను దారిద్ర్య రేఖ నుంచి పైకి తీసుకువచ్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, రచయితలు, కళాకారులను భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆదివాసీ గిరిజన మహిళలు తయారు చేసిన గిరిజన వంటకాలు చాలా బాగున్నాయని తెలిపారు. %భవిష్యత్తు మహిళా సాధికారతపై ఆధారపడి ఉందని, ఈ విషయం తాను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన సందర్భంగా గుర్తించానని గవర్నర్ చెప్పారు. స్వయం శక్తితో ఉపాధి కల్పించుకొని విజయాలు సాధించిన మహిళల గురించి సమాజానికి తెలియజేయాలని కోరారు. మహిళల చేతుల్లో డబ్బు ఉన్నప్పుడు ఆర్థిక సాధికారత వస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న జీవన పరిస్థితుల మెరుగు కోసం కృషి చేయడం చాలా ముఖ్యమని అభిప్రాయపడ్డారు. జిల్లా వైద్య ఆరోగ్యం, విద్య రంగాలను పరిశీలిస్తే మెరుగైన స్థానంలో ఉన్నాయన్నారు. 2024లో పదో తరగతిలో గిరిజన విద్యార్థులు 92 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. 2047 నాటికి ఇండియా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలని ఆయన ఆకాంక్షించారు. భద్రాచలం, పర్ణశాలలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాలను పర్యాటకంగా అభివృద్ధి చేసుకొని ఉపాధి అవకాశాలు కల్పించుకోవచ్చన్నారు.

# మీరేమో సబర్మతిని ఫ్రంట్ నిర్మించుకుంటారు

చిన్నచూపు చూస్తోందని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించా రు. దక్షిణాది రాష్ట్రాలకు ఐక్యత అవసరమని సిఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. సంపద సృష్టించేది దక్షిణాది రాష్ట్రాలని, తమ సొ మ్మును అనుభవించేది ఉత్తరాది రాష్ట్రాలని ఆయన ఆరోపించారు. సౌత్ రాష్ట్రాలకు మోడీ అందించిన సహకారం చాలా తక్కువ సిఎం పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన డీలిమినేషన్ చే యడం అన్యాయమని సిఎం రేవంత్ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దగా నిధులు ఇవ్వకపోయినా ఇక్కడి ఓట్లు కావాలని ఎలా అడుగుతారని రేవంత్ ప్రశ్నించారు. నార్త్‌తో పోలిస్తే సౌత్ స్టేట్స్ ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నా వాటిలో తిరిగి పొందేది మా త్రం చాలా తక్కువ వాటా ఉందన్నారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా ఏబిపి నెట్‌వర్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ది సదరన్ రైజింగ్ సమ్మిట్'ను సిఎం రేవంమత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సం దర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ కేంద్రానికి తాము ఒక్క రూ పాయి పంపిస్తే తిరిగి వెనక్కి వస్తుంది కేవలం రూ.40 పైసలు మా త్రమేనన్నారు. అదే యూపి నుంచి పన్నుల ద్వారా కేంద్రానికి రూపాయి వెళితే రూ.7లు, బీహార్‌కు రూ.6లు వెనక్కి వస్తున్నాయన్నారు.కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను దక్షిణాది రాష్ట్రాలు ఆహ్వానిస్తున్నా నిధుల విషయంలో మాత్రం వివక్ష జరుగుతూనే ఉందని ఆయన విమర్శించారు. దేశ జనాభాను దృష్టిలో ఉంచుకొని అప్ప ట్లో కుటుంబ నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు పాటించాయన్నా రు. కు.ని. పాటించని ఉత్తరాది రాష్ట్రాలు ఇప్పుడు లబ్ధి పొందుతున్నాయని రేవంత్ ఆరోపించారు. దేశ జీడిపిలో దక్షిణాది రాష్ట్రాల వాటా 30 శాతం కాగా, జనాభా 16 శాతం అని జనాభా ప్రాతిపదికన కాకుండా పన్నుల వాటాగా నిధులు కేటాయించాలని సి ఎం డిమాండ్ చేశారు. దక్షిణాది రాష్ట్ర ఐక్యత పోరాటాలు కొనసా గాలని, దక్షిణాది రాష్ట్రాలు ఉద్యమాలకు సిద్ధమవుతున్నాయని ఆ యన తెలిపారు. రాజకీయ కారణాల వల్ల కర్ణాటక సిఎం సిద్ధరామయ్య నాయకత్వం వహించలేకపోయారని,ఎన్డీఏతో పొత్తు వల్ల చంద్రబాబు ముందుకు రావడం లేదని, అవసరమైతే తానే నాయకత్వం వహిస్తానని సిఎం రేవంత్ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల ఐక్యత, అభివృద్ధికి కోసం పోరాడుతామని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ ఉత్తర భారత దేశానికి చెందిన వ్యక్తి కావడంతోనే ఈ ప్రాంతాన్ని పట్టించుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు.

ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూసేలా అంతర్జాతీయ స్థాయిలో గాంధీ ఐడియాలజీ కేంద్రంగా బాపూఘాట్‌ను అభివృద్ధి చేయబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈసా, మూసా నదులు కలిసే చోట బాపూఘాట్ ఉందని, అక్కడ గుజరాత్‌లోని సర్దార్ వల్లబాయ్ పటేల్ విగ్రహం మాదిరిగా బాపూఘాట్ లో గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని సిఎం రేవంత్ చెప్పారు. మూసీ పునరుజ్జీవాన్ని చేసి గాంధీ వారసులుగా తాము బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామంటే దీనిని బిఆర్ఎస్, బిజెపిలు ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయని ఆయన ప్రశ్నించారు.మీరు గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ నిర్మించుకోవచ్చని, కానీ, తాము మూసీ పునరుజ్జీవం చేస్తామంటే బిజెపి నేతలు ఎందుకు అడ్డుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. తాము గుజరాత్‌కు పోటీ ఇవ్వబోతున్నామని తెలిసే తెలంగాణను, హైదరాబాద్‌ను ఫినిష్ చేయాలని బిజెపి నేతలు మ ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్డుకుంటున్నారని సిఎం రేవంత్ ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ, రీజనల్ రింగ్‌రోడ్డు, రేడియల్ రాడార్, ఇరిగేషన్ ప్రాజెక్టులతో తెలంగాణ పురోగతి సాధించి గుజరాత్‌కు పోటీ ఇస్తుందన్న విషయం తెలిసే తమ ప్రయత్నాలను ఆపేందుకు బిజెపి, బిఆర్ఎస్‌లు కుట్రలు పన్నుతున్నాయన్నారు. బిఆర్ఎస్ వ్యతిరేకించిన మరుసటి రోజే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడతారని ఆయన ధ్వజమెత్తారు. ఫ్యూచర్ సిటీ నిర్మిస్తే సమస్య ఏమిటని రేవంత్ రెడ్డి నిలదీశారు.ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే మాకు మద్ధతిచ్చారుపదేళ్లు ప్రభుత్వాన్ని నడిపించిన గత సిఎం కెసిఆర్ పది సార్లు కూడా సెక్రటేరియట్‌కు రాలేదని ప్రతిపక్ష హోదా ఇస్తే పది నిమిషాలు గవర్నర్ స్పీచ్ విని వెళ్లిపోయారని సిఎం రేవంత్ ధ్వజమెత్తారు. కెసిఆర్‌కు ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే ఎందుకు బయటకు రావడం లేదని సిఎం రేవంత్ ప్రశ్నించారు. కెసిఆర్ జమీందార్ అని భావిస్తున్నారని అందుకే బయటకు రావడం లేదని సిఎం విమర్శించారు. ప్రజలు ఎన్నుకుంటే తాము అధికారంలోకి వచ్చామని మీకు నచ్చకుంటే ఇంట్లో కూర్చోవాలని, తమ ప్రభుత్వాన్ని పని చేయనివ్వాలని ఆయన సూచించారు. తమ ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకోవాలని చూస్తే ప్రజలు అంతా గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలతో కెసిఆర్ ప్రజల ఆలోచనను అర్థం చేసుకోవాలన్నారు. ప్రజల ఆలోచనను పట్టించుకోకుంటే వచ్చే ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రభుత్వాన్ని పడగొట్టాలని అనుకున్నారని దాంతో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలే తనకు మద్దతుగా నిలిచారని సిఎం రేవంత్ తెలిపారు.నెహ్రూ నుంచి మొదలుకొని ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పివి నర్సింహారావు, మన్మోహన్ సింగ్ వంటి అనేక మంది కాంగ్రెస్ ప్రధానులు ఈ దేశంలో అనేక సంస్కరణలు, విప్లవాలు తీసుకువచ్చారని సిఎం రేవంత్ తెలిపారు. మూడో సారి ప్రధాని అయిన నరేంద్రమోడీ ఈ దేశ ప్రజల కోసం ఏ రెవల్యూషన్ తీసుకువచ్చారని సిఎం రేవంత్ ప్రశ్నించారు. పార్టీలను చీల్చడం, భావోద్వేగాలతో రాజకీయాలు చేయడం తప్ప మీరు చేసిందేంటని ముఖ్యమంత్రి నిలదీశారు. ఈ దేశంలో ఉత్తర, దక్షిణ భారత దేశం అనే విభజన తేవడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా నార్త్ వ్యక్తి ప్రధానిగా ఉండే సౌత్ వ్యక్తి రాష్ట్రపతిగా ఉండటం ఆనవాయితీగా ఉండేదన్నారు. కానీ, ఆ నియమాన్ని మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

# అది లక్ష్మీ బాంబో..తుస్సు బాంబో

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి త్వరలోనే బాంబులు పేలుతాయన్నారని, ఆ బాంబులు ఆయన అక్రమ దందాల గురించో లేక సిఎం రేవంత్‌రెడ్డి బావమరిది తీసుకున్న రూ.1137 కోట్ల కాంట్రాక్ట్ అవినీతి గురించో కావొచ్చునని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎంఎల్ఏ కెటిఆర్ వ్యాఖ్యానించారు. శుక్రవారం సిరిసిల్లలో తెలంగాణ విద్యుత్ ని యంత్రణ మండలి ఛైర్మన్ టి శ్రీరంగారావు అధ్యక్షతన జరిగిన స మావేశంలో, ఆ తరువాత మీడియాతో ఆయన మాట్లాడుతూ..శ్రీనివాస్‌రెడ్డి చెబుతున్న బాంబులు లక్ష్మీబాంబు లో, సుతిలి బాం బులో, తుస్సు బాంబులో తేలిపోతుందని ఎద్దే వా చేశారు. కొత్త బిచ్చగాడు రేవంత్‌రెడ్డి అని, వైఎస్ రాజశేఖర్‌రెడ్డితోనే తాము పో ట్లాడామని, చిట్టినాయుడో లెక్కనా అని అ న్నారు.లచేతకాని వెధవలకు భయపడమని,దమ్ముంటే ముందు 100 రోజుల్లో అమలు చేస్తామని ఇచ్చిన 6 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేసులకు తాము భయపడమని, చావుకు తెగించి తెలంగాణ తెచ్చినోళ్లమని, ఒరిజినల్ బాంబులకే భయపడలేదని, తుస్సు బాంబులకు భయపడతామా.. ఏం పీక్కుంటారో పీక్కోండి సవాల్ విసిరారు. అన్నారు. అడ్డమైన కేసులు పెట్టి జైలుకు పంపితే ప్రజల కోసం పోతామన్నారు. 100 శాతం రియల్ ఎస్టేట్ దందాలు సాగించే వారిపై, ఆర్ఆర్ ట్యాక్సులు వసూలు చేసేవారిపై ఇంతకు వంద రెట్లు వడ్డీతో సహా తేల్చుకుంటామన్నారు.మళ్లీ అధికారంలోకి వచ్చేది తామేనని ధీమా వ్యక్తం చేశారు. కొడంగల్‌లో దొంగలు దొంగలు కలిసి ఊళ్లు పంచుకున్నట్లు రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీ, మేఘా కంపెనీ రూ.4500 కోట్ల అవినీతిని తాము మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే వెలికి తీస్తామన్నారు. జగిత్యాల ఎంఎల్‌ఏ సంజయ్ కుమార్ తాను పార్టీ మారలేదని అంటున్నారని, రేవంత్‌రెడ్డితో కండువా కప్పించుకోలేదా అన్నారు. ఇలాంటి వారిని రాజకీయ వ్యభిచారులని అంటారని వ్యాఖ్యానించారు. జగిత్యాల ఎంఎల్‌ఏతో సహా తమ పార్టీ మారిన 10 మంది ఎంఎల్‌ఏలు రాజకీయ వ్యభిచారులే అన్నారు. ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి స్థానిక ఎంఎల్‌ఏ పార్టీ మారాడంటే.. మంత్రి శ్రీధర్ బాబు పార్టీ మారలేదంటున్నారని అన్నారు. గతంలో రేవంత్‌రెడ్డి పార్టీ మారిన వారిని రాళ్లతో కొట్టి చంపమన్నారని, ఇప్పుడు ఎవరిని రాళ్లతో కొట్టాలన్నారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో హైకోర్టు స్పందించినా స్పీకర్ స్పందించడం లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ కార్యకర్తలను వారే హత్య చేసుకుంటున్నారని, పోలీసుల కుటుంబాలపై పోలీసులు దాడులు చేస్తున్నారని అన్నారు. సిరిసిల్లలో బతుకు తెరువు, ఉపాధి కోసం అల్లాడుతున్న వస్త్ర పరిశ్రమలోని ఆసామికి, దేశంలో అత్యంత కోటీశ్వరుడైన అదానీకి విద్యుత్ చార్జీల్లో తేడా లేకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.

విద్యుత్‌తో మానవాళికి విడదీయలేని అనుబంధం ఏర్పడిందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు విద్యుత్‌తో నిర్వహించినా ప్రజలపై ఒక్క రూపాయి కూడా భారం పడకుండా విద్యుత్ సరఫరా చేశామని అన్నారు. పది నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలపై రూ. 18,500 కోట్లు విద్యుత్ చార్జీల భారం పెంచే ప్రతిపాదనలు సిద్ధం చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. బిఆర్ఎస్ పదేళ్లలో నెలకు 1000 కోట్ల రూపాయలు విద్యుత్ చార్జీలు ప్రభుత్వం భరించి ఏటా 1200 కోట్ల విద్యుత్ చార్జీలను ప్రభుత్వం భరించిందన్నారు.24 గంటలు రైతులకు ఉచిత విద్యుత్ అందించామన్నారు. విద్యుత్ చార్జీలు పెంచే ప్రతిపాదనలు బిఆర్ఎస్ తిరస్కరిస్తోందన్నారు.అశాస్త్రీయంగా, అసంబద్ధంగా ప్రతిపాదనలు పెట్టి పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు.విద్యుత్ చార్జీలు అసంబద్ధంగా పెంచడం తలతిక్క నిర్ణయమన్నారు. కాంగ్రెస్ పాలనలో కొత్త పరిశ్రమలు రావడం లేదని, ఉన్న పరిశ్రమలు దెబ్బతింటున్నాయన్నారు. విద్యుత్ అంటే వ్యాపారం కాదని, ప్రగతి పురోగతి సాధించేదన్నారు. కరెంట్ సమస్యతో మలిదశ ఉద్యమం ప్రారంభమైందన్నారు. చిన్న, మధ్య, కుటీర, సూక్ష్మ పరిశ్రమలను కాపాడుకుంటేనే వాటిపై ఆధారపడిన లక్షలాది మంది జీవనోపాధి పొందుతారని అన్నారు.

రానున్న వేసవిలో దాదాపు 70 నుండి 80 శాతం మంది వినియోగదారులు 300 యూనిట్ల పైన విద్యుత్ వినియోగిస్తారని అన్నారు. ఇది అందరిపై పడే భారమన్నారు. సిరిసిల్లలోని చిన్న ఆసామికి, బడా వ్యాపారి అదానీకి ఒకే రేట్ వర్తింపచేయడాన్ని తాను అధికారులను ప్రశ్నిస్తే గుజరాత్ రాష్ట్రంలో అమలవుతున్న విధానాన్ని అనుసరిస్తున్నామని సమాధానమిచ్చారని మండిపడ్డారు. గుజరాత్‌లో గడ్డి తింటే మనమూ గడ్డి తింటామా అని తాను ప్రశ్నించినట్లు కెటిఆర్ వివరించారు. ప్రభుత్వం చార్జీలు పెంచితే అడ్డుకుంటామన్నారు. ప్రజలతో కలిసి పోరాటం చేస్తామన్నారు. కరెంట్ కోతలు, చార్జీల మోతలు కాంగ్రెస్ పాలనలో ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఆత్మహత్యలు లేని తెలంగాణ కోసం ప్రయత్నిస్తే కాంగ్రెస్ పది నెలల పాలనలో సిరిసిల్ల పట్టణంలో ఇప్పటికే 10 మంది నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని, రాష్ట్రంలో మరో 8 మంది ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో కాకుండా ప్రధాని మోడీ నాయకత్వంలో పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సి ఎల్ రమణ, మాజీ ఎంఎల్‌ఏ సుంకె రవిశంకర్, నాఫ్‌కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల వారీగా జాబ్ మేళాలు : మంత్రి పొన్నం

డేటా సేకరించి వారికి ఆసక్తి ఉన్నా విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రోత్సహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఇప్పటికే హుస్నాబాద్ నియోజకవర్గంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకి మంచి స్పందన వచ్చిందని, దాని ద్వారా 5 వేల మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని తెలిపారు.విదేశాల్లో లక్షల్లో జీతాలు ఉన్న ఉద్యోగాలకు టాంకాం కంపెనీ ద్వారా నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఇక్కడి నుండి మంచి కంపెనీలకు పంపించడానికి ఉన్న మెరుగైన అవకాశాలను ఉపయోగించుకోవాలని సూచించారు.%ముఖ్యంగా జర్మనీ, జపాన్ , కెనడా, గల్ఫ్ దేశాలు, యూఎస్ఏ, యూకే, ఇజ్రాయేల్, న్యూజిలాండ్ దేశాల్లో ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు ఉండనున్నాయి. ఇప్పటికే టాంకాం ద్వారా శిక్షణ ఇచ్చి వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు అధికారులు తెలిపారు. సమావేశంలో స్పెషల్ సెక్రటరీ ఇండస్ట్రీస్ టాంకాం సీఈఓ డా.విష్ణు వర్ధన్ రెడ్డి , టాంకాం జిఎం నాగ భారతి, షబ్నా టాంకాం మేనేజర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వం బాధ్యత : మంత్రి దుద్దిల్ల శ్రీదర్

కొనసాగిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచడం కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాలమూరు జిల్లా సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కావడం వల్ల రానున్న రోజుల్లో ఇక్కడ స్కిల్ యూనివర్సిటీకి సంబంధించిన ఒక విభాగాన్ని ఇక్కడ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

%అంతేకాక స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆలోచన కోరిక మేరకు వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాలమూరు యూనివర్సిటీలో నూతన ఆవిష్కరణలకు అనుగుణంగా సాంకేతికపరమైన ఇంకూటేషన్ సెంటర్ ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. ఇక్కడ ఇంకుబేషన్ సెంటర్ ఏర్పాటుతో నూతన ఆవిష్కరణలకు అవకాశం ఏర్పడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 50వేలు ఉద్యోగాలు కల్పించిందని, గత ప్రభుత్వ పాలనలో పదివేల ఉద్యోగాలు కూడా రాలేదని వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా ఆడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ , మున్సిపల్ చైర్మన్ ఆనంద్, వైస్ చైర్మన్ షబ్బీర్, మార్కెట్ చైర్మన్ అనిత, వైస్ చైర్మన్ విజయకుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సంజయ్ రౌత్‌కు బెయిల్ మంజూరు



శివసేన(యుబిటి) రాజ్యసభ సభ్యుడు సంజయ్ రౌత్‌కు న్యాయస్థానంలో భారీ ఊరట లభించింది. బిజెపి నాయకుడు కిరీట్ సోమయ్య భార్య మేధా సోమయ్య దాఖలు చేసిన పరువునష్టం కేసులో సంజయ్ రౌత్‌కు దిగువ కోర్టు విధించిన కాగార శిక్షను శుక్రవారం నిలిపివేసిన సెషన్స్ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. దిగువ కోర్టు తీర్పును సవాలు చేస్తూ సంజయ్ రౌత్ దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌ను న్యాయమూర్తి సంజీవ్ పింగ్లే విచారణకు స్వీకరించారు. శుక్రవారం కోర్టులో వ్యక్తిగతంగా హాజరైన రౌత్ తనకు బెయిల్ మంజూరు చేయాలని అర్థించారు. రూ. 50,000 పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేసిన కోర్టు ఈ కేసుపై తుది వాదనలు వచ్చే ఏడాది జనవరి 31న జరుగుతాయని తెలిపింది. కాగా..కిరీట్ సోమయ్య భార్య మేధా సోమయ్య దాఖలు చేసిన పరువునష్టం కేసుపై సెప్టెంబర్ 26న తీర్పు ఇచ్చిన జుడిషియల్ మెజిస్ట్రేట్(ఫస్ట్ క్లాస్) ఆర్తీ కులకర్ణి సంజయ్ రౌత్‌ను దోషిగా నిర్ధారించి 15 రోజుల జైలు శిక్షతోపాటు రూ. 25,000 జరిమానాను విధించారు. అయితే అప్పీలు చేసుకునేందుకు వీలుగా జైలు శిక్షను 30 రోజులపాటు న్యాయమూర్తి నిలిపివేశారు.

# మంత్రి సురేఖపై కోర్టు సీరియస్



హైదరాబాద్: కొండా సురేఖ త నపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ దాఖలు చేసిన రూ.100 కోట్ల పరువు నష్టం కేసులో మంత్రి కొండా సురేఖపై కోర్టు సీరియస్ అయ్యింది. మం త్రి చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉ న్నాయంటూ మండిపడింది. ఓ బాధ్యత గల మ హిళ మంత్రి ఇలాంటి కామెంట్స్ చేయటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని పేర్కొంది. కెటిఆర్‌పై కొం డా సురేఖ వ్యాఖ్యలను హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు సీరియస్‌గా పరిగణించింది. భవిష్యత్‌లో ఇంకెప్పుడూ కెటిఆర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చే యవద్దని కొండాను సురేఖను ఆదేశించింది. అ త్యంత జుగుప్సాకరంగా ఉన్న ఆ వ్యాఖ్యలను మీ డియా, సోషల్ మీడియా, వెబ్‌సైట్లు, అన్ని సో షల్ మీడియా ఫ్లాట్‌ఫామ్స్‌నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. యూట్యూబ్, ఫేస్ బుక్, గూగుల్ సంస్థలకు కూడా ఈ వ్యాఖ్యలు ఉన్న వీడియోలను తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. కొండా సురేఖ వ్యాఖ్యలను ప్రసారం చేసిన, కథనాలు ప్రచురించిన మీడియా సంస్థలకు కూడా కోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ కామెంట్లకు సంబంధించిన అన్ని కథనాలను సోషల్ మీడియా నుంచి తొలగించాలని ఆయా సంస్థలను కోరింది. కొండా సురేఖ వ్యాఖ్యలు సమాజంలో చెడు ప్రభావాన్ని చూపుతాయని, ఆమె వ్యాఖ్యలకు సంబంధించిన అన్ని కథనాలు, వీడియోలు పబ్లిక్ డొమైన్‌లో ఉండవద్దని కోర్టు తెలిపింది. పరువు నష్టం కేసుకు సంబంధించిన ఓ కేసులో మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై కోర్టు ఇంత ఆగ్రహం వ్యక్తం చేయటం ఇదే తొలిసారి.కోర్టు ఆదేశాలను మంత్రి కొండా సురేఖ పాటించాలని బిఆర్ఎస్ లీగల్ సెల్ సభ్యులు లలితా రెడ్డి అన్నారు. తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ లీగల్ సెల్ సభ్యులు వేణు గోపాల్ రావు,జక్కుల లక్ష్మణ్,ప్రవీణ్,కావ్యశ్రీ భాస్కర్,కార్తీక్‌లతో ఆమె మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పైన మంత్రి కొండా సురేఖ అక్టోబర్ 2న అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు. ఆమె మంత్రి స్థాయిలో ఉండి వేరే మహిళలపై కామెంట్స్ చేశారని, మంత్రి చేసిన వ్యాఖ్యలపై కెటిఆర్ ఆమెపై రూ. 100 కోట్ల పరువునష్టం దావా వేశారని చెప్పారు.



అవసాన దశలో నేను
ఆరంభ దశలో నీవు
అనుభవాలతో నేను
అమాయకత్వంతో నీవు
వడలిన మేనుతో నేను
చిగురాకు కాయంతో నీవు
చదివిన పుస్తకం నేను
తెరవని గ్రంథం నీవు
పుట్టెడు జ్ఞాపకాలతో నేను

తెల్లని కాగితంలా నీవు
బాధ్యతల చెరలో నేను
బంధాల కౌగిట్లో నీవు

పండిపోయిన తలతో నేను
పండు వెన్నెల నవ్వుతో నీవు
బరువైన బంధంగా నేను
ప్రియమైన బాధ్యతగా నీవు
ఊసులు చెప్తూ నేను

ఊ కొడుతూ నీవు
బోసి నవ్వులతో నేను
పాల బుగ్గలతో నీవు

ఆరిపోయే దివ్వె నేను
వెలిగే దీపం నీవు
రాలిపోయే పువ్వు నేను
వికశించే కుసుమం నీవు....

**సేకరణ, నన్నపు రవి రాజ్**

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ... ఇద్దరు మృతి



**మెట్ పల్లి ( మన వెలుగు ) అక్టోబర్ 25** మెట్ పల్లి పట్టణ శివారులోని వెల్లుల్ల రోడ్డులో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని బండ లింగాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ (50) అక్కడికక్కడే మృతి చెందాడు తీవ్రంగా గాయపడ్డ వెల్లుల్ల గ్రామానికి చెందిన స్వామి (42) మెట్ పల్లి ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కొరకు నిజామాబాద్ ఆసుపత్రికి తీసుకు వెళుతుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## విద్యార్థులకు అండగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు జిట్టా సునీల్ యాదవ్



**కూకట్ పల్లి ( మన వెలుగు ) అక్టోబర్ 25 :** అమ్రిత ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ మెడికల్ సైన్సెస్) కళశాల విద్యార్థులు ఓకేషనల్ కోర్సు లో భాగంగా పారామెడికల్ విభాగంలో చేరరు ఒకోక్కో విద్యార్థి నుంచి 50వేల నుండి లక్ష రూపాయల వరకు యాజమాన్యం విద్యార్థుల వద్ద నుండి తీసుకుందని కని విద్యార్థులు తీసుకున్న కోర్స్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లో వర్తించదు అని తెలుసుకోని విద్యార్థులు ఆందోళ్లన చెందారు ,సునీల్ యాదవ్ విద్యార్డులు మద్దతుగా పోలీస్ స్టేషన్ లో యాజమాన్యం పై కేసు నమోదు చేయించి విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వలని యాజమాన్యం వారిని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సర్టిఫికెట్ ఇపిస్తామని భరోసా ఇచ్చారు. విద్యార్థుల కు తమ పూర్తి మద్దతు ఉంటుంది అని జిట్టా సునీల్ కుమార్ యాదవ్ తెలిపారు.

## మూసి బాధితులకు మద్దతుగా కార్పొరేటర్ రావుల శేషగిరి




**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 25 :** మూసి పరివాహక ప్రాంతంలోని ఇల్లు కూల్చివేతకు నిరసనగా బాధితులకు మద్దతు తెలుపుతూ ఇంద్ర పార్క్ ధర్నా చౌక్లో ధర్నా కార్యక్రమం పాల్గొనేందుకు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అధ్యక్షతన నీవహించిన గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత ఆధ్వర్యంలో అన్నపూర్ణ అమ్మవారి ఆలయం నుంచి బయలుతేరిన డివిజన్ నాయకులు కార్యకర్తలు బాధితులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాలుకొన్నారు కార్పొరేటర్ మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన బిజెపి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలుపుతూ పేద ప్రజలకు ఎప్పుడు కష్టం వచ్చినా బిజెపి పార్టీ ముందు నిలబడి ప్రభుత్వాన్ని ఎదిరించి ప్రభుత్వంతో కొట్లాడుతుందని చెప్పడం జరిగింది. రాబోయే కార్పొరేషన్ ఎలక్షన్ లో జిహెచ్ఎంసి బిజెపి కైవసం చేసుకోవడం ఖాయమనిదానికి స్వచ్ఛందంగా ప్రజలు మద్దతు తెలుపుతున్నారని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పటేల్ , డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మణ్ ,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రేవతి సింగ్ , జిల్లా ఉపాసన ఉపాధ్యక్షులు మురలీకృష్ణ ,నాయకులు జగదీష్, నవీన్, మధు, శ్రీను, లక్ష్మణ్ గౌడ్, సంగమేశ్ మహిళ నాయకురాలు రమాదేవి, జ్యోతి, గీతా తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మీడియా సమావేశం

**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 25 :** జగిత్యాల జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి జగిత్యాల నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ హత్యల గూర్చి కామెంట్ చేశారు ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ జగిత్యాలలో రాజకీయ హత్యలు రాజకీయ వ్యభిచారం కు జగిత్యాల నాయకులు అర్థం చెప్తున్నారని అన్నారు ప్రస్తుత జగిత్యాల ఎమ్మెల్యే నేను కాంగ్రెస్లో చేరలేదు బారసాకు రాజీనామా చేయలేదని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అనడం చూస్తే తాళి కట్టలే సంసారం మాత్రం చేస్తున్నా అన్నట్టు ఉందని మండిపడ్డారు సీనియర్ నాయకుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి రైతు నాయకుడిగా మంచి పేరు ఉందని గత పదేండ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు హత్యా రాజకీయాలు జరగలేదని ఎప్పుడు రైతుల మంచి కోరే సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జీవన్ రెడ్డి ఇప్పుడు రాజకీయ హత్యల గురించి మాట్లాడుతున్నాడని విమర్శించారు



# వ్యభిచారంపై కొరడా ఝులిపించిన పోలీసులు

## బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ





**కూకట్ పల్లి ( మన వెలుగు ) అక్టోబర్ 25 :** బస్టాండుల్లో ,మెట్రో స్టేషన్ ల కింద హైవే రోడ్ల పై నిల్చొని వికృత చేష్టలుచేస్తూ,ప్రయాణికులకు,సామాన్య ప్రజలకి ఇబ్బందికరంగా మారిన వ్యబిచారులపై పోలీసులు కొరడా ఝులిపించారు.బాలానగర్ జోన్ డిసిపి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో స్పెషల్ ఆపరేషన్ నిర్వహించారు. కూకట్పల్లి, కెపిహెచ్బి పోలీసులు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్,రిజర్వ్ పోలీస్, షీ టీమ్స్,కానిస్టేబుల్ నుండి ఏసీపీ స్థాయి అధికారులతో కలుపుకొని దాదాపు 49 పోలీస్ సిబ్బంది తో ఏర్పాటు చేసిన ఆపరేషన్ లో నాలుగు బృందాలకు కూకట్పల్లి డివిజన్ అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో కూకట్ పల్లి,కెపిహెచ్ బి మెట్రో స్టేష న్ భాగ్యనగర్ కాలని బస్టాండ్ లోఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ ఆపరేషన్ ద్వారా వ్యభిచారనికి పాల్పడుతున్న 31 మంది మహిళలు,నలుగురు ట్రాన్స్ జెండర్లు నాలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరి పై ఇమ్మొరల్ ట్రాఫిక్ నివారణ చట్టం 1956 క్రింద కేసు నమోదు చేశారు.గతంలోను ఇలాంటి స్పెషల్ ఆపరేషన్ లో 22 మంది పట్టుబడగా కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో నాలుగు కేసులు,కెపిహెచ్ బి పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు నమోదు చేశారు.సత్ప్రవర్తన కొరకు కూకట్పల్లి మండల రెవిన్యూ అధికారితో కౌన్సిలింగ్ ఇప్పించి బిఎన్ ఎస్ చట్టం 35 కింద వారికి నోటీసులు జారీ చేసి విడుదల చేసారు అని ఇకపై ఇలాంటి ఆపరేషన్లు జరుగుతూనే ఉంటాయని తెలిపారు. సైబరాబాద్ పోలీసులు వ్యభిచారం,సంబంధిత కార్యకలాపాలకు వ్యతిరేకంగా చట్టాలు కఠినంగా అమలు చేస్తాయని,ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలను సహించదు అని చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు జరిగినట్లైతే సమీపం లో ఉన్న పోలీస్ స్టేషన్ లో లేదా 100 నంబర్ పై సమాచారం ఇవ్వాల్సింది గా ప్రజలకు పిలుపునిచ్చారు.

# ప్రొ.డా.కోదండరామ్ ను ఘనంగా సన్మానించిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 25 :** జిల్లా కేంద్రంలోని,పాల్వంచ పట్టణంలో కె.టి.పి.యస్. ఇంజనీర్స్ అస్సోసియేషన్ హాల్ లో యస్.ఇ.కా టం. సంజీవయ్య పదవి విరమణ మహొూత్సవానికి ముఖ్య అధితిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రత్యేక ఉద్యమ పందా నిర్వహించి,రాష్ట్రం సాధించిన, బహుము ఖ ప్రజ్ఞశాలి,వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దిన, ఉన్నత విద్యావంతులు ప్రొఫిసర్,యం.యల్.సి శ్రీ.డా.కోదండ రామ్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల దండ, శాలువతో ఘనంగా సన్మానించిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు, మాదిగ జే.ఏ.సి.జెన్ కో(కె.టి.పి.యస్.) ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు కలకోల.శ్రీనివాస్ మరియు ఇంజనీర్స్ బృద్రం తదితరులు, యం.యల్.సి.కోదండ రామ్ వెంట వారి జిల్లా అధ్యక్షులు మల్లెల.రామానాధం, కార్యకర్తలు ఉన్నారు.

# చిన్న పిల్లల్లో ఇమ్యూనిటీ పెరగాలంటే ఏం చేయాలి?



పెద్దలైనా, పిల్లలైనా వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే రోగ నిరోధక శక్తి మెరుగ్గా ఉండాలి. అప్పుడే ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉంటారు. అయితే, పసిపిల్లలకు ఇమ్యూన్ సెల్స్ తల్లి పాల ద్వారా వస్తాయి. అలాగే, వయసుకు తగిన వ్యాక్సిన్లు వేయిస్తుంటే, చాలా రకాల ఇన్ఫెక్షన్ల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చు. అలాగే పోషకాహారం అందించడం ద్వారా కూడా ఇమ్యూనిటీ పెరుగుతుంది.

తల్లి పాలలోని కొలోస్ట్రమ్ పిల్లల్లో ఇమ్యూనిటీని పెంచుతుంది. పుట్టినప్పటి నుంచీ కనీసం ఆరు నెలలపాటు తల్లి పాలు తాగితే వాళ్ల రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటుందని ఎన్నో అధ్యయనాలు చెప్తున్నాయి.ఖనిజ లవణాలన్నిటిలోకి జింక్ పిల్లల ఇమ్యూనిటీ సిస్టమ్‌పై ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. ఇది బీన్స్, నట్స్ వంటి ప్రొటీన్ ఫుడ్స్‌లో పుష్కలం.తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరల్లోని యాంటీ ఆక్సిడెంట్స్ కణాలను పాడవకుండా కాపాడుతాయి. వ్యాధుల బారినుంచి రక్షిస్తాయి. బెర్రీస్, బ్రొకోలీ, పాలకూర, ఆవాల ఆకులు (మస్టర్డ్ లీవ్స్) మొదలైన వాటిలో యాంటీ ఆక్సిడెంట్స్ చాలా ఉంటాయి.గట్ హెల్త్ కూడా చాలా ముఖ్యం. జీర్ణ వ్యవస్థ పనితీరు బాగుంటేనే ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. శరీరంలో మంచి బ్యాక్టీరియా పెరగాలన్నా, పేగు మార్గాలు దృఢంగా ఉండాలన్నా ప్రోబయాటిక్స్ పుష్కలంగా ఉండే ఆహారం పిల్లలకు ఇవ్వాలి. రోజూ పెరుగుతోపాటు ఒక పండు కచ్చితంగా పెట్టాలి. కొంచెం పెద్ద పిల్లలైతే పెరుగులో క్యారెట్, కీరా తరుగు వేసి ఇస్తే ఇష్టంగా తింటారు. పిల్లలకు రోజూ 10 నుంచి 14 గంటల నిద్ర అవసరం. అది కూడా మధ్యలో ఎలాంటి ఆటంకం లేకుండా ఉండాలి. రాత్రి నిద్ర పుచ్చే ముందు గోరు వెచ్చని నీళ్లతో స్నానం చేయించడం, లైట్‌గా మసాజ్ చేయడం, కొంతసేపు పుస్తకం చదివించడం వంటివి చేయాలి. సరిపడా నిద్రపోయే పిల్లలు అంత త్వరగా ఇన్ఫెక్షన్ల బారిన పడరు.

యాంటీ బయాటిక్స్ త్వరగా పని చేస్తాయన్న మాట నిజమే. అయినా సరే, వాటికి దూరంగా ఉండాలి. ఎందుకంటే, అవి శరీరంలోని మంచి బ్యాక్టీరియాను పూర్తిగా తొలగిస్తాయి. దానివల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి తగ్గుతుంది.

# నైట్ షిఫ్ట్ చేస్తున్నారా? ఆరోగ్యం కోసం కచ్చితంగా పాటించాల్సిన రూల్స్ ఇవే!!

**చాలామంది ఐటీ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు రాత్రిళ్లు పని చేస్తూ ఉంటారు. ఇక నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు ఏం చేయాలి? ఏం చేయకూడదు? ఇప్పుడు తెలుసుకుందాం. నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్ర ఆపుకోవటానికి ఏది పడితే అది తినటం, తాగటం చేస్తుంటారు. కానీ అది మంచిది కాదు. అర్ధరాత్రి దాటిన తర్వాత నిద్ర వస్తుందని కాఫీలు, టీలు తాగకూడదు . దీంతో ఉదయం నిద్ర పోవడానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుంది. అంతేకాదు అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు శరీరం డీహైడ్రేట్ కాకుండా నీరు ఎక్కువగా తాగాలి . మజ్జిగ, జావా ఇలాంటివి తీసుకోవాలి. దీంతో శరీరం అలసి పోకుండా ఉంటుంది. నైట్ డ్యూటీ చేసే వాళ్ళు రాత్రివేళ మసాలాలు, కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు, కార్బోహైడ్రేడ్స్ ఎక్కువగా ఉండే ఆహారాలు తినకూడదు. ఒకవేళ రాత్రి సమయంలో తినాలి అనుకుంటే డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్స్, సలాడ్స్ వంటివి తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.**

హరిహర వీరమల్లు షూటింగ్ లో భారీ అగ్నిప్రమాదం...

ఉదయం, సాయంత్రం కాసేపైనా వ్యాయామం యోగా వంటివి చేస్తే శారీరక, మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉండదు.మద్యపానం అస్సలు మంచిది కాదు. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు మద్యం సేవిస్తే పని సరిగా చేయలేక ఒత్తిడితో ఇబ్బంది పడతారు.కాబట్టి జాగ్రత్త. ప్రతిరోజూ కాసేపు ఎండ తగిలేలా చూసుకోవాలి. శరీరానికి ఎండ తగలకుండా ఉంటే ఆరోగ్యం పాడవుతుంది. ఇక నైట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్రపోయే సమయాన్ని విభజించుకోవాలి. వాళ్ళు నిద్ర పోవాలి ఉదయం పూట నాలుగు గంటలు, మళ్లీ డ్యూటీ సమయానికి ముందు మరో రెండు మూడు గంటలు నిద్ర పోవాలి. నిద్ర పోవడానికి వీలుగా ఇంట్లో బెడ్ రూమ్ సిద్ధం చేసుకొని, కుటుంబ సభ్యులకు సహకరించవలసిందిగా ముందే చెప్పి పెట్టుకోవాలి. నిద్ర సమయంలో సెల్ ఫోన్ మ్యూట్ పెట్టుకుంటే మంచిది.

# కొడంగల్ నియోజవర్గానికి నేడు సీఎం రేవంత్ రెడ్డి రాక



**మద్దూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 25 :** కొడంగల్ నియోజకవర్గానికి శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు. మద్దూర్ లో ఇటీవలే మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివరాజ్ కుమారుడు కీ:శే సతీష్ కుటుంబాన్ని మరియు బొంరాస్పెట్ మండలం రేగడిమైలారంలో ఇటీవలే మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీ:శే నర్సి రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి రానున్నారు.

# కోస్గి ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్




**నారాయణ పేట ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 25 :**కొడంగల్ నియోజకవర్గం కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు రికార్డులను పరిశీలించారు డ్యూటీ డాక్టర్ అనుదీప్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెయిన్ కిల్లర్ టిటి ఇంజక్షన్ ల కొరత ఉందని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అనుదీప్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు, ఎల్లప్పుడూ మందు లు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు.వైద్యుల భద్రతకు పోలీసులను ఏర్పాటు చేస్తే బాగుంటుంది అని యస్పి యోగేష్ గౌతమ్ ను కోరారు, అందుకు ఎస్పీ సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ అనుదీప్ తెలిపారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత గుస్సాడి నృత్యకారుడు కనకరాజు మృతి



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 25 :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలం మర్లవాయి గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత గుస్సాడీ నృత్య కళాకారుడు కనకరాజు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. శనివారం మధ్యాహ్నం మార్లవాయి గ్రామంలో ఆదివాసి సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించనున్న కుటుంబ సభ్యులు తెలిపారు. గుస్సాడీ నృత్యాన్ని ప్రదర్శిస్తూ, నేర్పుతూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన కనకరాజుకు 2021లో భారత ప్రభుత్వం, పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించింది. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో 2021 నవంబరు 9న అవార్డును ప్రధానం చేసిన కేంద్ర ప్రభుత్వం.

# హత్యచారానికి గురైన కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 25 :** కుత్బుల్లాపూర్లో గత నాలుగు రోజుల కిందట బౌరంపేట్ వాసులు నాగరాజు దంపతుల 4 సంవత్సరాల కుమార్తె మీద అత్యాచారం గురవడం చాలా బాధాకరం. ఈ సంఘటన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి రాగా శుక్రవారం రెయిన్బో హాస్పిటల్ చేరుకొని పాప కుటుంబాన్ని పరామర్శించి వాళ్లకు మనో ధైర్యం కల్పించి అన్ని విధాలుగా అదుకుంటానని తెలిపారు. అదేవిధంగా నిందితుడికి కఠినంగా శిక్ష పడేల చేస్తానని తెలియజేసారు ఇట్టి కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, ఎన్ ఎమ్ సి అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి,125 డివిజన్ అధ్యక్షులు ఎం. డి లాయక్, మధుసూదన్ రెడ్డి , శ్రీనివాసరావు, గఫ్ఫార్, అబ్బు , రహీం, కలీం, అజయ్, ఆమీర్, నయీమ్, ఖలీల్ రెహమాన్, మహేష్, కాజా మరియు తదితరులు పాల్గొన్నారు .

# ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యం కూడా.!



ఏ పంట వేసిన కేవలం జీవనోపాధి కోసం మాత్రమే, ఏ ఆహారం తీసుకున్నా ఆరోగ్యం కోసం మాత్రమే. ఆరోగ్యమే ఆనందం. ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యానికి పునాది మాత్రం రసాయన రహిత సేంద్రియ పంటలే. హరిత విప్లవం నుంచి నేటి వరకు ప్రపంచాన్ని పట్టి పీడించే రసాయన పద్ధతులపై క్రమంగా విముఖత పెరుగుతుంది. ప్రపంచమంతా నేడు సేంద్రియ జపం చేస్తోంది. సకల అనర్థాలకు మూలమైన రసాయన ఎరువులు, పురుగుమందులకు దూరంగా ఉంటూ ప్రకృతి పర్యావరణ విధానాలకు ఆదరణ చూపుతున్నారు. రసాయనక సాగులో ఉన్న లోపాలను గుర్తించి ప్రకృతి బాట పట్టిన రైతులు ఎందరెందరో. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఆరోగ్య సంక్షోభం, అనార్యోగం. కాలుష్యం అనేది నాణ్యమైన ఆహార ఉత్పత్తుల కొరత వంటి అంశాలు ఎంతో మందిని ప్రకృతి వ్యవసాయం వైపు నడిపిస్తున్నాయి.

**ఆరోగ్యమే మహాభాగ్యం**

జనాభా వేగంగా పెరుగుతుంది. జనాభా ఆహార అవసరాలు తీర్చేందుకు పెద్ద ఎత్తున ఆహార పంటల సాగు చేస్తున్నారు. అయినా ఒక్కసారి వరదలు, కరువు, చీడపీడల వల్ల పంట నష్టం తప్పడం లేదు. ఇలాంటి సమయంలో కూరగాయలు, ధాన్యం ధరలు పెరిగిపోయి జనం గగ్గోలు పెడుతున్నారు. అనారోగ్యాలకి కారణమయ్యే మందుల పంటలు వద్దనుకునే వారికి పరిష్కారం మిద్దె తోట. ఇది ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యానికి వరం కూడా. ఒకప్పుడు చిరు దివ్వెగా మొదలైన మిద్దెతోట నేడు కాంతి పుంజమై ప్రకాశిస్తోంది. నగరవాసులు అంతా ఒకర్ని చూసి మరొకరు స్ఫూర్తి పొంది మిద్దె తోటలను విస్తరింప చేస్తున్నారు.తోట పని మాకు చేత కాదు, మావల్ల కాదన్న వారు కూడా మేము సైతం అంటూ ముందుకు వస్తున్నారు. నేడు ప్రతి నగరంలో డాబా సేద్య దారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. సొంతింటి పంటకు మించిన మాధుర్య వంట లేదంటే పంటలు పండిస్తున్నారు. ఇంటికి కావాల్సిన పండ్లు కూడా పండిస్తూ ఇంటి పంట రుచులు ఆస్వాదిస్తున్నారు. ఒకప్పుడు గ్రామాల్లో వేసే మిద్దె తోటలు ఇప్పుడు పట్టణాలకు కూడా పాకాయి. ఉన్న కొద్దిపాటి స్థలంలోనే ఆకుకూరలు, పండ్లతోటలు వేస్తూ లాభాలు పొందడమే కాకుండా ఆరోగ్యాన్ని పొందుతున్నారు.

**డాబాలపై సేంద్రియ సాగు**

కూరగాయలు కొనడానికి అయ్యే ఖర్చులు తగ్గించుకోవడం, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెరటి తోటల పెంపకమే మార్గం. పట్టణ ప్రాంతాలలో పోషక పదార్థాల నిచ్చే కూరగాయలను పెంచి అందరికి ఆదర్శం అవుతున్నారు. పెరుగుతున్న జనాభాను, పోషకాహార లోపాన్ని, కూరగాయల ధరలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన తాజా కూరగాయల్ని, ఆకుకూరల్ని, పండ్లను అందుబాటులోకి తెచ్చేందుకు ఇంటి దివ్యవరం. పెరటి తోటల పెంపకం%ఖా% డాబా పైన సేంద్రీయ పద్ధతిలో కూరగాయలను పండించుకొని తాజా ఆహారాన్ని కొంతవరకు పొందవచ్చు.

గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లోని డాబాలపై సేంద్రియ సాగు ద్వారా టి అవసరాలకు సరిపడే కూరగాయలు పండించుకోవచ్చు. అంతే కాదు ఖాళీ స్థలం ఎక్కువగా ఉంటే లక్షల్లో ఆర్జించవచ్చు. టెర్రస్ గార్డెన్ గురించి చాలా మందికి తెలుసు. కానీ భవనాలపై చిన్న చిన్నగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇంటిల్లిపాదికీ కావాల్సిన కూరగాయలు పండ్లు పండించుకోవచ్చు. ఎలాంటి పురుగు మందులు, రసాయనాలతో పనిలేకుండా సేంద్రియ పద్ధతిలో ఆరోగ్యకరమైన ఉత్పత్తులను తీయవచ్చు. కేవలం వ్యవసాయ పొలాల్లోనే కాదు, ఖాళీ జాగాలో, ఇంటి పైకప్పు పైన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు సాగు ద్వారా ధరలను కూడా నియంత్రించవచ్చని వ్యవసాయ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఇంటి పైకప్పుపై కనీసం వంద చదరపు అడుగుల స్థలంలో కూడా ఏటా 300 కిలోల కూరగాయల దిగుబడి తీయవచ్చని పరిశోధనల ద్వారా తేలింది.

**వ్యవసాయ భూములపై ఒత్తిడి తగ్గించాలి**

పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలను తీర్చేందుకు సాగు భూములపై ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో భూములు సారాన్ని కోల్పోతున్నాయి. మరోవైపు పట్టణాలు వేగంగా విస్తరించడంతో సాగు భూమి తగ్గిపోతుంది. వీటికి తోడు ఎల్ నినో, లానినో ప్రభావంతో వరదలు, కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. వీటిని అధిగమించి ఆహార అవసరాలు తీర్చుకోవాలంటే పెరటి సేద్యం, మిద్దె సేద్యం తప్పనిసరి, పట్టణాల్లో, గ్రామాల్లో ఏ కొద్ది ఖాళీ స్థలం ఉన్న అందులో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు సాగు చేసుకోవాలి. ఖాళీ స్థలాలు అందుబాటులో లేకుంటే ఇంటి పై కప్పులపై కూరగాయల సాగు చేపట్టవచ్చు. విశ్రాంత ఉద్యోగులు, గృహిణులే కాదు, వారాంతంలో ఉద్యయోగులు గార్డెన్ లో పని చేయడం ద్వారా ఆరోగ్యంతోపాటు, ఇంటికి కావాల్సిన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు పండించుకోవచ్చు. ఎక్కువ ఖాళీ స్థలం, ఇంటి పై కప్పు అందుబాటులో ఉంటే నెలకు కనీసం రూ.10 వేల నుంచి లక్షల్లో ఆర్జించవచ్చు.

**పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు**

పట్టణాల్లో నివసించే వారికి గ్రామాల్లో లాగా అంతగా ఖాళీ స్థలం ఉండదు. అయితే ఉన్న స్థలంలోనే పెరటి తోటల పెంపకాన్ని చేపట్టవచ్చు. దీనివల్ల ఆహ్లాదకరమైన వాతావరణం తో పాటు, రసాయనాల ప్రభావం లేని కూరగాయలను పొందవచ్చు. పరిసరాల ప్రాంతాల్లో ఉన్నటువంటి ఖాళీ స్థలాల్లో పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు చేస్తున్నారు. కూరగాయల పెంపకం పై బడి పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు పిల్లలు మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే కూరగాయలను పండించవచ్చు.

**ఏడాది పొడవునా కల్తీ లేని కూరగాయలను తినవచ్చు.**

రోజురోజుకు కూరగాయల రేట్లు పెరుగుతున్న నేపథ్యంలో పెరటి తోట సాగు విధానం అందరికీ అనుకూలంగా ఉంటుంది.. పెరటి తోటల పెంపకంలో ఎట్టి పరిస్థితిలోనూ విషపూరితమైన రసాయన మందులు వాడరాదు. పెంపకంలో చిన్న చిన్న పద్ధతులు పాటించడం ద్వారా మంచి దిగుబడి తో పాటు నాణ్యమైన కూరగాయలను పొందవచ్చు.పెరటి తోటల పెంపకం వలన ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఏడాది పొడవునా కూరగాయలు పొందవచ్చు.కల్తీ లేని కూరగాయలను ఇంట్లోనే తక్కువ ఖర్చుతో పొందవచ్చు. అధిక పోషక విలువలు కలిగిన తాజా కూరగాయలు లభిస్తాయి..కుటుంబ సభ్యులకు, చిన్న పిల్లలకు మొక్కల పై ఆరోగ్యం పైన పోషక విలువలు కలిగిన ఆహార నియమాలపై అవగాహన పెంచవచ్చు. పెరటి మొక్కల పెంపకం వలన మానసిక ఉల్లాసమే కాక, శారీరక వ్యాయామానికి కూడా ఉపయోగపడుతుంది.

**అసలు ఏం చేయాలి**

సాగుచేసే పెరటి తోటల విషయంలో చాలా శ్రద్ధ తీసుకోవాలి. ముందుగా పశువుల ఎరువు వేసి నేలను చదును చేయాలి. తర్వాత పాదులు తీసుకుని విత్తనాలను సరైన దూరంలో విత్తుకోవాలి. విత్తిన వెంటనే తేలికపాటి నీటి తడులు ఇవ్వాలి. ఐదారు రోజులకు ఒకసారి నీటి తడులు ఇవ్వాలి. వేడి వాతావరణం లేకుండా చూసుకోవాలి. ఎప్పటి కప్పుడు కలుపు సమస్య లేకుండా ఎండ, సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. తోటలకు నీటి వసతి దగ్గర ఉండే విధంగా చూసుకోవాలి. విత్తనాలు విత్తేటప్పుడు సరైన దూరం పాటించాలి.టమాటా మొక్కలు నాటిన వెంటనే కర్రలతో లేదా స్టేకింగ్తో ఊతం ఏర్పాటు చేయాలి. జాతి కూరగాయలైన కాకర, బీర, సొర వంటి వాటికి పందిర్లు పాకించాలి. ఇంటి పైకప్పుపై నేరుగా మట్టి పోసి సాగు చేయడం సాధ్యం కాదు. అందుకే కుండీలు ఏర్పాటు చేసుకోవాలి. లేదా పాలిథిన్ షీట్ కవర్ వేసుకుని చిన్ని చిన్న గదులు తయారు చేసుకోవాలి.

వర్షపు నీరు, మొక్కలకు పోసిన నీడి తడి ఇంటి పైకప్పుకు చేరకుండా జాగ్రత్తలు పాటించాలి. ఇంకా కొంచెం పెట్టుబడి పెట్టగలిగితే షేడ్ నెట్, పాలీహౌస్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇలాంటి ఏర్పాట్లు చేసుకుంటే ఏడాదంతా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు దిగుబడి తీయవచ్చు. మీ ఇంటి అవసరాలకే కాదు. మీ కాలనీ లోని అందరి అవసరాలు తీర్చవచ్చు. డబ్బు కూడా సంపాదించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో టెర్రస్ గార్డెన్ చేసే వారికి రాయితీపై పరికరాలు కూడా అందజేస్తున్నారు.

# భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!



విదేశీ పంటలను కూడా భారతదేశంలో రైతులు విస్తారంగా సాగుచేస్తున్నారు. లాభాలు వచ్చే ఏపంటైనా సరే రైతులు తమకున్న కమతంలోనే సాగు చేస్తు దిగుబడులను పొందుతు మార్కెట్ లో లాభాలను చవిచూస్తున్నారు. ఇండోనేషియా, సింగపూర్ దేశాలకే పరిమితమైన చెకుర్మనీస్, ప్రస్తుతం భారత్లో కూడా సాగు చేస్తున్నారు.

దీన్ని శాశ్వత ఆకు కూరగా పిలుస్తారు. ఇది అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుని అధిక దిగుబడినిస్తుంది. దీనిలో అనేక పోషకాలు ఉండటంతో ఔషధాల తయారీతో కూడా దీనిని వాడుతున్నారు. ఈపంటను కేరళలలో పెంచుతున్నారు. దీనిని పెరటి మొక్కగా కూడా పెంచుతారు. కంటి సమస్యల నివారణకు, జ్వరం తగ్గడానికి దీనిని ఎక్కువగా వాడుతారు.

**ఒక్కో మొక్క రూ.25**

చెకుర్మనీస్ మొక్క విదేశాలలో బాగా విస్తరించింది. అంతేకాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని దేశ విదేశాలకు ఈమొక్క బాగా పాకింది. దీనిలో విటమిన్ %ఖ% ఎక్కువగా ఉంటటం వల్లన ఇది కంటి సమస్యలను నివారిస్తోంది. దీని ఆకులతో పశువుల మేతగాను, కోళ్లకు మేతగాను దీనిని వాడుతున్నారు. అంతేకాకుండా సలాడ్, సూప్ గా వాడుతున్నారు.

చెకుర్మనీష్ మొక్క అన్ని రకాల నేలల్లో పెరుగుతుంది. ఇది కొంతవరకు నీడను తట్టుకోగలదు. కాండం కటింగ్ ద్వారా మరియు తాజా విత్తనాల ద్వారా కూడా వేస్తారు.

**వ్యవసాయంలో రక్షక పంటల ప్రాముఖ్యత.!**

ఈమొక్కలు వెంకటరామన్నగూడెం, హార్టీకల్చర్ రీసెర్చ్ స్టేషన్, డా. వై.యస్.ఆర్. హార్టీకల్చర్ యూనివర్సిటీలో అందుబాటులో ఉన్నాయి. ఒక్కో మొక్కను రూ. 25/-కు విక్రయిస్తున్నారు. వరుస నుండి వరస దూరం 30 సెం.మీ. మరియు మొక్క నుండి మొక్క మధ్య దూరం 10-15 సెం.మీ ఉండాలి. ఒక మొక్కకు వార్షిక దిగుబడి 3 కిలోల ఆకులు మరియు హెక్టారుకు 30 టన్నుల ఆకులను సంవత్సరంలో పండించవచ్చు.

# వేరుశనగ కాయలను నిల్వఉంచేటప్పుడు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు.!

భారతదేశంలో పండించే ముఖ్యమైన నూనగింజల్లో వేరుశనగ ప్రధానమైనది. ప్రస్తుతం అనేక ప్రాంతాలలో వేరుశనగ కోతలు ప్రారంభమైనాయి. కొన్నిచోట్ల వేరుశనగ కోతలు పూర్తయ్యాయి. కోతలు పూర్తయిన తర్వాత సరైన జాగ్రత్తలు పాటిస్తేనే ఈవిత్తనాన్ని రాబోయే ఖరీఫ్ లో విత్తనం కోసం వాడుకోవచ్చు. లేదంటే విత్తనం పుచ్చు పట్టి పనికి రాకుండా పోతుంది.

ఈబాధల నుండి విముక్తి పొందాలంటే రైతులు వేరుశనగ కోతలు మొదలుకొని నిల్వ చేసేంతవరకు తగు జాగ్రత్తలు పాటించాలి. వేరుశెనగను 70- 80% మొక్కల ఆకులు, కొమ్మలు, పసుపు వర్ణం గా మారి, కాయ డొల్ల లోపలి భాగం నిలువుగా మారినప్పుడు కోయాలి. కోత సమయంలో నేలలో తగినంత తేమ ఉండాలి.

**కోత తర్వాత జాగ్రత్తలు**



కోసిన పంటను తగిన తేమ వచ్చేవరకు మొక్కనుండి కాయలు వేరు చేయుటకు ముందు ఎండబెట్టాలి. ఇది రెండు విధాలుగా చేయవచ్చు, కాయలు పైభాగానికి వచ్చినట్లు వేరుశనగ మొక్కలను చిన్న చిన్న కుప్పలుగా వేయాలి.

లేదా మొక్కలను కర్రలకు కట్టి కాయలు పక్కకు వచ్చేటట్లు చేసి ఎండబెట్టవచ్చు. కాయలలో ఎక్కువ తేమశాతం ఉండే ఎండలో ఆరబెట్టకుండా తేమని 7-8 శాతానికి తీసుకురావాలి. ఇందుకుగాను వేడి గాలిని వదిలి పరికరాన్ని ఉపయోగించడం వలన కాయలను ఎక్కువ ఎండలో ఎండబెట్టుకోకుండానే తేమను తగు శాతానికి తీసుకురావచ్చును. కాయలను కదిలిస్తే ఘళ్ళుమని శబ్దం వచ్చినప్పుడు కాయలు బాగా ఎండినట్లు అర్థం.

**వేరుశనగలో రసం పీల్చు పురుగుల సమగ్ర యాజమాన్యం.!**

కాయలు పూర్తిగా ఎండక ముందే వర్షం వస్తే, వర్షం ఆగిన తర్వాత కాయలు మరల ఎండబెట్టాలి. లేదంటే శిలింధ్రం త్వరగా ఆశిస్తోంది.